నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023
PEDDAPALLI
పేజీలు : 8
PAGES



సిరిసిల్లలో కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం ఇస్తున్న ఆటో కార్మికులు, పట్టణంలో వందలాది ఆటోలతో ర్యాలీ

## ఆటో డ్రైవర్ల ఆందోళన బాట

మధ్యపేజీలో..

ఆటో డ్రైవర్లు ఆందోళన బాట పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తమ ఉపాధి దెబ్బతిన్నదంటూ రోడ్డెక్కారు. శుక్రవారం సిరిసిల్లలో వందలాది ఆటోలతో ర్యాలీ తీశారు. ఫైనాన్స్‌లో కొన్న ఆటోలకు నెలనెలా ఈఎంఐ కట్టలేని దుస్థితి వచ్చిందని ఆవేదన చెందారు. తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలంటూ కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని, ప్రతినెల జీవన భృతి ₹10వేలు, ప్రతి ఆటో డ్రైవర్‌కు జీవిత బీమా ₹5లక్షల పాలసీ సౌకర్యం కల్పించాలని కోరారు. సర్కారు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

- రాజన్న సిరిసిల్ల, డిసెంబర్15 (నమస్తే తెలంగాణ)

# జీఎస్టీ బోగస్ బిల్లుల కుంభకోణం రూ.300 కోట్లు?




- జగిత్యాల కేంద్రంగా భారీ దందా
- విచారణలో విస్తుపోయే నిజాలు
- తవ్వినకొద్దీ రూ.కోట్లలో అక్రమాలు
- చంద సాయితోపాటు పలువురు అదుపులోకి
- ఇప్పటికే 30 ఫేక్ ఖాతాల గుర్తింపు
- వివిధ జిల్లాలకూ బోగస్ బిల్లుల వ్యవహారం
- మరింతగా లోతుగా పరిశీలిస్తున్న అధికారులు





జీఎస్టీ బోగస్ దందా ప్రకంపనలు రేపుతున్నది. ఈ వ్యవహారంలో తీగ లాగితే డొంకంతా కదులుతున్నది. ఇప్పటికే దాదాపు ₹300 కోట్ల వరకు దందా జరిగినట్టు తెలుస్తుండగా.. అధికారులు మరింత లోతుగా విచారణ సాగిస్తున్నారు. ప్రధాన సూత్రధారుడిగా భావిస్తున్న జగిత్యాలకు చెందిన చంద సాయితోపాటు పలువురిని ఇప్పటికే అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నారు. మరికొంత మందిని సైతం అదుపులోకి తీసుకునేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుండగా, తవ్వుతున్న కొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దందా కేవలం జగిత్యాలకు మాత్రమే పరిమితం కాకుండా వివిధ జిల్లాలకు పాకినట్లుగా తెలుస్తుండగా.. అందులో చాలా మంది ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- కరీంనగర్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగా ప్రతినిధి)

మధ్యపేజీలో..

## ప్రభుత్వ విప్‌లుగా అడ్లూరి, ఆది

- ఉమ్మడి జిల్లాకు మరో రెండు పదవులు

తెలంగాణ ప్రభుత్వ విప్‌లుగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయగా, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌కు ఇప్పటికే మంత్రి పదవులు వరించగా, తాజాగా మరో రెండు పదవులు దక్కడంపై సంబురపడుతున్నారు.

- ధర్మపురి/వేములవాడ, డిసెంబర్15



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## ప్రజా క్షేత్రంలోకి వెళ్దాం

రాబోయే ఎన్నికల్లో సత్తాచాటుదాం



- భవిష్యత్ మనదే.. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి
- మాజీ ఎంపీ బీ వినోద్ కుమార్
- రామడుగులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

.. 8లో



ధర్మపురి: విలపిస్తున్న కార్యకర్తలను సముదాయిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే నా తపన

- గెలిచినప్పుడు పొంగిపోలేదు.. ఓడినప్పుడు కుంగిపోను
- ప్రజా తీర్పును శిరసావహిస్తా
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- మెతక మనిషిని కాదు.. అవసరమైతే కఠినంగా ఉంటా
- బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

.. 8లో

## కొనుగోళ్లలో తప్పిన అంచనా

- ఈసారి సెంటర్లకు తగ్గిన ధాన్యం
- 4 లక్షల మెట్రిక్ టన్నులు అనుకుంటే వచ్చింది సగమే..
- ఇప్పటివరకు కొన్నది 2.13 లక్షల మెట్రిక్ టన్నులే
- ప్రైవేట్ వ్యాపారులు కొనడం, దిగుబడి తగ్గడమే కారణం?



కొత్తపల్లి కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు

ధాన్యం కొనుగోళ్లలో అంచనా తప్పింది. ఎన్నికల సమయంలో కొనుగోళ్లు ప్రారంభం కావడం, అధికారులంతా ఈ పనిలోనే నిమగ్నమై ఉండడంతో కొంత నిర్లిప్తత కనిపించింది. ఫలితంగా ఎక్కువ మంది రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోగా, ఈ సారి వరికి తెగుళ్లు ఆశించి కూడా దిగుబడి పెద్ద మొత్తంలో తగ్గింది. సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాలని కరీంనగర్ జిల్లా యంత్రాంగం ప్రణాళికలు వేసుకుంటే, ఇప్పటి వరకు కేవలం 2.13 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనగలిగింది. ఇప్పటికే కొనుగోళ్లు మందగించడంతో మరో మూడు నాలుగు రోజుల్లో కేంద్రాలన్నింటినీ మూసివేసే పరిస్థితి ఉన్నది.

మధ్యపేజీలో..

- కరీంనగర్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)